## వర్షాలకు నష్టపోయిన పంటల వివరాలు అందించాలి : సబ్ కలెక్టర్


మంజీర పరివాహనప్రాంతాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 29, (ప్రభాతవార్త):** మండలపరిధిలోని గూడురు గ్రామ శివారు లోని మంజీర పరివాహన ప్రాంతాన్ని సోమవారం సబ్ కలెక్టర్ ఉమాహారతి పరిశీలించారు. గ్రామ శివారులో పంటలు నష్టపోయిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాలకు పంటలు నష్టపోయిన వివరాలను నివేదిక రూరంలో అందించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు శివకృష్ణ, రెవిన్యూ సిబ్బంది, వ్యవసాయ అధికారులు ఉన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ఎల్లాపూర్ బ్రిడ్జిపై మొసలి

**పాపన్నపేట, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లాపూర్ బ్రిడ్జిపై సోమవారం ఉదయం మొసలి పిల్ల కనిపించింది. మంజీరా ఉగ్రరూపం దాల్చి ఎల్లాపూర్ బ్రిడ్జి పై నుండి రెండు రోజులపాటు నీరు ప్రవహించిన సంగతి తెలిసిందే. దీంతో వరదల్లో వచ్చిన మొసలి పిల్ల బ్రిడ్జిపై సైడ్ పిల్లర్ల పై పడుకుంది. ఈ బ్రిడ్జ్ మెదక్ బొడ్మెట్పల్లి ప్రధాన రహదారిపై ఉండడంతో ఆ రోడ్డు గుండా ప్రయాణించే ప్రయాణికులు ఆగి మరి దాన్ని చూడ సాగారు.




విరిగిన బతుకమ్మ విగ్రహం ఎడమ భుజం, పక్కన సద్దుల బతుకమ్మ రోజే రంగులు వేస్తున్న దృశ్యం

## బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో అధికారుల నిర్లక్ష్యం

**విరిగిన బతుకమ్మ విగ్రహం ఎడమ భుజం**
**అసౌకర్యాల నడుమ బతుకమ్మ వేడుకలు**
**మున్సిపల్ అధికారుల తీరుపై ప్రజల మండిపాటు**

**చేర్యాల, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతి రూపమైన బతుకమ్మ పండుగ ఏర్పాట్లలో చేర్యాల మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కనిపించింది. ఉత్సవాలకు ప్రభుత్వం నుండి మున్సిపాలిటీకి రూ.8 లక్షలు మంజూరు కాగా ఎంగిలిపూల రోజు ముందే నుంచే అధికారులు సౌక ర్యాలు కల్పించకపోవడంతో ప్రజలు ఎవరి వీధుల్లో వారే వేడుకలకు సౌకర్యా లను ఏర్పాట్లు చేసుకున్నారు. ప్రభుత్వం ఈ నెల 30న సద్దుల (పెద్దబతుకమ్మ) ఉత్సవాలు జరుపుకోవాలని ప్రకటించింది. కానీ సోమవారం రోజే ఈ ఉత్సవాలను పట్టణంలో జరుపుకున్నారు. ఈ క్రమంలో ఉత్సవాలకు సంబంధించిన టెండరు ఓ కాంట్రాక్టరుకు దక్కగా మరో బినామి కాంట్రాక్టరుతో పనులు చేయిస్తుండడంతో అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. అంతేకాకుండా సద్దుల బతుకమ్మ రోజే నామమాత్రంగా అక్కడక్కడ పనులుచేసి వదిలేయ డం, బతుకమ్మ కట్టపై ఉన్న బతుకమ్మ విగ్రహం ఎడమ బుజం విరిగి ఉన్నా మరమ్మతులు చేపట్టక పోవడంతో ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంట్రాక్టర్ చేయించాల్సిన పనులన్నీ మున్సిపల్ సిబ్బందితో చేయించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అలాగే పట్టణంలో ఎక్క డెక్కడ ఎంత మేరకు ఉత్సవాలకు ఏర్పాట్లు చేశారో సంబంధిత అధికారులు పూర్తి విచారణ చేయాలని పలువురు కోరుతున్నారు.

### నామమాత్రంగా బతుకమ్మ వేడుకల ఏర్పాట్లు

**పచ్చిమడ్ల సిద్ధిరాములుగౌడ్, 2వ వార్డు మాజీ సభ్యుడు**

చేర్యాల మున్సిపల్ పరిధిలో నామమాత్రంగా బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్ల విషయంలో అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. ఉత్సవాలకు రూ.8లక్షలు మంజూ రయ్యాయని సమాచారం. ఒక బతుకమ్మ కుంట వద్ద తప్పా ఎక్కడెక్కడ పనులు చేశారో తెలపాలని, అలాగే జిల్లా కలెక్టర్ పట్టించుకుని ఆ నిధులపై పూర్తి విచారణ చేయాలని కోరుతున్నాం.

## రేషన్ డీలర్ల పెండింగ్ కమీషన్ వెంటనే ఇవ్వాలి

**రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వంగరి నాగరాజు**


కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న రేషన్ డీలర్లు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** రేషన్ డీలర్లకు రావాల్సిన ఆరు నెలల కమీషన్ వెంటనే ఇవ్వలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వంగిరి నాగరాజు డిమాండ్ చేశారు. రేషన్ డీలర్ల ఆరునెలల పెండింగ్ కమీషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేషన్ డీలర్లు పారదర్శకంగా పనిచేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను మొదటి స్థానంలో నిలిపి ప్రజల మన్ననలను పొంది ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు వస్తున్నా రేషన్‌డీలర్ల సమస్యలను మాత్రం తీర్చడం లేదన్నారు. రేషన్ డీలర్లు 6 నెలలుగా కమీషన్ రాక తీవ్ర ఇబ్బందులు పడుడుతున్నారని తెలిపారు. 6 నెలలుగా సెంట్రల్ కమీషన్ సెప్టెంబర్ నెల స్టేట్ కమీషన్ విడుదల కాలేదన్నారు. రేషన్ డీలర్లు ఆర్థిక ఇబ్బందులతో దుకాణాలను నడుపుతున్నా సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని చెప్పారు. కమీషన్ విడుదల చేయక పోవడంతో పండుగలపూట డీలర్ల కుటుంబాలు పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి సరఫరా చేసే బియ్యం బస్తాలకు చిల్లులు పడి తక్కువ వస్తున్నా 50 కిలలో ఉంటాయని దుకాణాలకు సరఫరా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఎంఎల్ఎస్ పాయింట్లో వే బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో పార్టీ అధికారంలోకి రాగానే డీలర్లకు రూ.5వేల గౌరవ వేతనం, రూ.300 కమీషన్ చెల్లిస్తామని చెప్పి అధికారంలోకి రాగానే పట్టించు కోవడం లేదన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న కమీషన్ చెల్లించి రేషన్ డీలర్లను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు లక్ష్మారెడ్డి, అజీజ్, పాము సత్తయ్య, మోనయ్య, చంద్రం, ప్రమీల, బాలమల్లు, నరేందర్, బాబురావు, తిరుపతి, బానర్సయ్య, రమేష్, రాజేందర్, సతీష్, వీరేశం పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి : ఎంపిడివో

**జోగిపేట, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని అందోలు ఎంపిడివో రాజేశ్ సూచించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్‌కు సోమవారంనాడు జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికలపై శిక్షణ ఇచ్చారు. ఇందులో ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించటంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఏలాంటి పరిస్థితుల్లో పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని, ఏమైనా సమస్యలు ఎదురైతే తమ పై అధికారుల దృష్టికి వెంటనే తీసుకొని రావాలని పేర్కొన్నారు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపివో సోమనారాయణ, మాస్టర్ ట్రైనర్ భూమయ్య, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఏ.మాణయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడివో రాజేశ్

# ఎట్టకేలకు స్థానిక ఎన్నికలకు మోగిన నగారా

* రెండు విడతల్లో ఎంపిటిసి, జడ్పీటిసి, మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు
* జిల్లాలో 230 ఎంపిటిసి, 26 జడ్పీటిసి స్థానాలకు, 510 గ్రామపంచాయతీలకు జరగనున్న ఎన్నికల పోరు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

కొద్ది నెలలుగా ఎదురు చూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎట్టకేలకు ఎన్నికల షెడ్యూల్ సోమవారం విడుదల చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల నగారా మోగడంతో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ చర్చ ప్రారంభమైంది. జిల్లాలోని 230 ఎంపిటిసి స్థానాలకు 26 జడ్పిటిసి స్థానాలకు రెండు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. అలాగే జిల్లాలోని 510 గ్రామ పంచాయతీలకు మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటగా రెండు విడతల్లో ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల నిర్వహణకు అక్టోబర్ 9న రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. అదే రోజు నుంచి ఎంపిటిసి, జడ్పీటిసి స్థానాలకు నామినేషన్లను స్వీకరించనున్నారు. కాగా ఎంపిటిసి,జడ్పీటిసి స్థానాలకు ఎన్నికలు ముగియగానే మూడు విడతల్లో నిర్వహించే సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర న్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. మొత్తం మీద రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేయడంతో గ్రామీణ ప్రాంతాల్లోని ఆశావహులు బరిలోకి దిగడానికి సిద్ధమవుతున్నారు.



### ములుగు మండలంలో... రిజర్వేషన్ల తారుమారుతో గందరగోళం

**ములుగు, సెప్టెంబరు 29 (ప్రభాతవార్త):**

ములుగు మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ రంగంలో ఉత్కంఠ రేపుతున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం బిసి రిజర్వేషన్ ప్రభావం గ్రామీణ రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. గతంలో సర్పంచ్, ఎంపిటిసి, జెడ్‌పిటిసి స్థానాలు తమకే వస్తాయని ఆశతో కూర్చున్న నాయకులు ఇప్పుడు ఒక్కసారిగా అయోమయంలో పడిపోయారు. గ్రామాల్లో తమ ఆధిపత్యం కొనసాగించాలనే ఉద్దేశంతో నాయకులు గతంలోనే క్యాడర్‌ను బలపరిచే ప్రయత్నం చేశారు. ఓటర్లను ఆకర్షించేందుకు ఆర్థిక సహాయం, సామాజిక సేవ, వ్యక్తిగత సంబంధాలు వంటి పలుమార్గాల్లో ముందుగానే ప్రణాళికలు రచించారు. అయితే రిజర్వేషన్ల తారుమారుతో ఆ ప్రయత్నాలన్నీ వృధా కావడంతో కొత్త సమస్యలు తలెత్తాయి. బిసి రిజర్వేషన్ వస్తుందని భావించిన స్థానంలో ఓసి జనరల్ రావడం, ఓసి జనరల్ వస్తుందని అనుకున్న స్థానంలో ఎస్సీ రిజర్వేషన్ రావడం వంటి పరిణామాలు చోటుచేసుకోవడంతో స్థానిక నాయకులు ఒక్కసారిగా మాటలు రాక సైలెంట్ అయిపోయారు. 2025 ఎన్నికల్లో తమ స్థానాన్ని కాపాడుకోవాలన్నకసితో వారు అనేక ఏర్పాట్లుచేసినా రిజర్వేషన్ మార్పులు అన్ని సమీకరణలను గందరగోళంలోకి నెట్టేశాయి. ఇక భర్తల స్థానంలో భార్యలను రంగంలోకి దింపే పరిస్థితులు కూడా తలెత్తాయి.

దీంతో గ్రామాల్లో రాజకీయ చర్చలు మరింత రగిలిపోయాయి. రిజర్వేషన్ తారుమారుతో నాయకులలో అసహనం, అనుమానం పెరిగి పోతుండ గా, 2025 ఎన్నికలు ఏ దిశగా మలుపు తిరుగుతాయో అన్న ఉత్కంఠ ప్రాంతీయ రాజకీయాల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

## అభివృద్ధికి అడ్డుపడుతున్నది కాంగ్రెస్, బిఆర్ఎస్‌లే

**బిజెపి జిల్లా అధ్యక్షుడు రాధామల్లేష్‌గౌడ్**

**నర్సాపూర్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** పట్టణాభివృద్ధికి అడ్డుపడుతుంది కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలేనని బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్‌దాస్ రాధా మల్లేష్‌గౌడ్ అన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని బిజెపి కార్యాలయంలో వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణాభివృద్ధికి ఆ రెండు పార్టీలే అడ్డు తలుగుతున్నాయన్నారు. దీంతో గతంలో నిర్మాణాలు చేపట్టిన ప్రభుత్వ కార్యాలయాలు అసంపూర్తిగా మిగిలిపోయాయని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధికి రూ.15 కోట్ల నిధులు మంజూరుకాగా మేమే తెచ్చామని కాంగ్రెస్ అంటే మేమే తెచ్చామని టిఆర్ఎస్ నాయకులు పోటీ పడుతున్నారన్నారు. ఈ రెండు పార్టీలు పట్టణానికి ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. అదే విధంగా నర్సాపూర్లో తాత్కాలికంగా మున్సిపల్ కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం అసంపూర్తిగా పనులు నిలిచిపోయాయని అన్నారు. అయితే కోర్టు భవనానికి అతిగతి లేదని ఎద్దేవా చేశారు. ఈ 15 కోట్ల నిధులు ప్రజల మధ్య పార్టీలకు అతీతంగా సమావేశాన్ని ఏర్పాటుచేసి నర్సాపూర్ అభివృద్ధి కోసం ఏమి చేస్తాము ఏమి చేయాలన్నది ప్రజలకు వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వాళ్దాస్ రాధా మల్లేష్ గౌడ్ తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు


మాట్లాడుతున్న వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్

పాప గారి రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు పాప గారి పెద్ద రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, వెల్మికన్నె రాజేందర్, జిల్లా కార్యదర్శులు బాలరాజు అశోక్ సాదుల, జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్ జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, బిజెపి మండల అధ్యక్షులు నీలి నాగేష్, పట్టణ అధ్యక్షుడు నీరుడి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి సంఘసాని రాజు, బోర్ వెల్ రాంరెడ్డి, నాయకులు బాలరాజ్, శ్రీకాంత్, బబ్బురి కృష్ణ, నాగేష్ గౌడ్,బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## వ్యాయామంతోనే ఆరోగ్యం

**ఎస్‌పి పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**

ప్రతినిత్యం వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటామని సంగారెడ్డి జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ అన్నారు. సోమవారం ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలాజీ ఆసుపత్రి ఆధ్వర్యంలో పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి సంగారెడ్డి పాత బస్టాండ్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మనిషి పుట్టినప్పటి నుంచి రౌండ్ ద క్లాక్‌గా గుండె నిరంతరం పనిచేస్తూ ఉంటుందని, నిరంతరం పనిచేసే గుండెను ఆరోగ్యంగా కాపాడుకోవాల్సిన అవసరం ఉంటుదన్నారు. పోలీసులకు పని ఒత్తిడి ఎక్కువని, అనియతమిత జీవనశైలి, ఆహారపు అలవాట్లు గుండెకు సంబంధించిన వ్యాధులకు దారి తీసే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రతి వ్యక్తి నిత్యం శారీరక, మానసిక ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటిస్తూ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యమే మనిషికి నిజమైన సంపద అని గుర్తు చేశారు. సీపీఆర్ పట్ల ప్రజలందరూ అవగాహన కల్గి ఉండాలన్నారు. కార్యక్రమంలో బాలాజీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్, అదనపు ఎస్పీ రఘునందన్‌రావు, బాలాజీ ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబాజీపేటలో కారు-బైక్ ఢీ

**ఒకరికి తీవ్రగాయాలు**

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మండల పరిధి అంబాజీపేటలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. శాలిపేట గ్రామానికి చెందిన రమేష్ చిన్నశంకరంపేట నుండి గవ్వలపల్లి వైపునకు వెళ్తుండగా అంబాజీపేటకు రాగానే మెదక్ నుండి చేగుంట వైపునకు వెళ్తున్న కారు ఎదురుగా వచ్చి రమేష్ ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. రమేష్ కాలు విరిగి తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### మైకులు, లైట్లు చోరీ

**శివ్వంపేట, సెప్టెంబరు 28 (ప్రభాతవార్త) :** బతుకమ్మ సంబరాలకు ఏర్పాటుచేసిన మైకులు లైట్లు చోరీ జరిగిన ఘటన శివ్వంపేటలో చోటు చేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల గోమారం గ్రామానికి చెందిన కాముని అనిల్ వృత్తి టెంట్ హౌస్ నిర్వహిస్తున్నారు. ఈనెల 28న శివ్వంపేట పెద్దచెరువు కట్టపై బతుకమ్మ సంబరాలకు ఏర్పాటు చేసిన రెండు మైకులు, 10 ఎల్ఈడి లైట్లు రాత్రి 10 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. ఈ విషయంపై కాముని అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.

### డ్రైవర్‌కు రెండేళ్ల జైలు శిక్ష : ఎస్ఐ

**జోగిపేట, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** మద్యం మత్తులో లారీ నడిపి ఒకరి మృతికి కారణమైన డ్రైవర్‌కు రెండేళ్లు జైలు శిక్ష పడినట్లు ఎస్ఐ పాండు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆయన తెలిపారు. 2014లో తాగిన మత్తులో లారీ నడిపి డెగావత్ విజయ్, డెగావత్ సోనాబాయ్‌లు వెళ్తున్న బైకును చౌటకూరు వద్ద ఢీకొట్టాడు. దీంతో డెగావత్ విజయ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్వాతిగౌడ్ వాదనలమేరకు జోగిపేట మున్సిఫ్ కోర్టు మెజిస్ట్రేట్ అసదుల్లా షరీఫ్ నిందితుడు సయ్యద్ రఫీక్‌కు రెండు సంవత్సరాల జైలుశిక్ష విధించినట్లు జోగిపేట ఎస్ఐ పాండు తెలిపారు.

# జిల్లాలో ఘనంగా సద్దుల బతుకమ్మ

**-జనంతో కిటకిటలాడిన చెరువులు.. జన సముద్రమైన సిద్దిపేట కోమటిచెరువు**


క్యాంపు కార్యాలయం నుంచి బతుకమ్మను తీసుకువస్తున్న మాజీ మంత్రి హరీష్‌రావు సతీమణి శ్రీనిత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయాలకు అద్దంపట్టే సద్దుల బతుకమ్మ పండగను జిల్లాలోని ఆయా గ్రామాల్లో మహిళలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు సాగిన బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా సోమవారం సద్దుల బతుకమ్మను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గునుగు, తంగేడు, బంతి, చామంతి తదితరపూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ప్రధాన వీధుల్లోని చౌరస్తాల వద్ద పెట్టి చప్పట్లు చరుస్తూ గౌరి దేవిని కోలుస్తూ పాటలు పాడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి పెద్దఎత్తున్న గ్రామాల్లోని చెరువులకు తరలివెళ్లారు. చెరువుల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేశారు. బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేయడానికి పెద్ద ఎత్తున్న మహిళలు, చిన్నారులు, పెద్దలు తరలిరావడంతో జనంతో కిటకిటలాడాయి. తమ వెంట తెచ్చుకున్న పిండి వంటలను ఒకరికి ఒకరు పంచుకుంటూ ఆరగించారు.

**సిద్దిపేటలో...**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ సంబరాలను చివరి రోజు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ప్రధాన కూడలీల వద్ద పెట్టి బతుకమ్మ పాటలు పాడి అడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి కోమటి చెరువుకు తరలివెళ్ళారు. బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి మహిళలతో పాటు చిన్నా పెద్దా అంతా తరలిరావడంతో కోమటి చెరువు ప్రాంతం జనంతో నిండిపోయింది. ఎటు చూసినా జనం కనిపించారు. బతుకమ్మలను నిమజ్జనం చేసిన అనంతరం వెంట తెచ్చుకున్న పిండి వంటలను ఒకరికి ఒకరు పంచుకున్నారు. బతుకమ్మలను నిమజ్జనం చేసే సమయంలో అవాంఛనీయ సంఘటనలకు తావ్వికుండా తగు ఏర్పాట్లు చేశారు.

**సద్దుల బతుకమ్మ సంబరాల్లో ఆడి పాడిన మాజీ మంత్రి సతీమణి**

జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు క్యాంపు కార్యాలయంలో ఆయన సతీమణి శ్రీనిత, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు, కౌన్సిలర్ కొండం కవితసంపత్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్‌రెడ్డితో కలిసి సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఆడిపాడారు. అనంతరం బతుకమ్మను కోమటిచెరువులో నిమజ్జనం చేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు కోమటిచెరువు వద్ద నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

**పకడ్బందీగా ట్రాఫిక్ ఏర్పాట్లు**

కోమటి చెరువుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. వాహనాలు వెళ్లడానికి, బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు వెళ్లడానికి, పాదాచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ ట్రాపిక్ మళ్లింపజేయడంతోపాటు పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేశారు. చెరువు వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**గ్రామాల్లో...**

**సిద్దిపేట అర్బన్/చిన్నకోడూరు/కొముురవెల్లి/నంగునూర్/ మిరుదొడ్డి సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**

సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్, నారాయణరావుపేట మండలాల్లోని ఆయా గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో చెరువుల వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి గ్రామ కార్యదర్శులు తగు ఏర్పాట్లు చేశారు.

**చిన్నకోడూరులో...**

చిన్నకోడూరు మండలంలోని వివిధ గ్రామాల్లో 7 రోజుల్లో ఘనంగా సద్దుల బతుకమ్మ జరుపుకున్నారు. వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒక్క చోట చేర్చి మహిళలు బతుకమ్మ ఆడారు. తొమ్మిది రోజుల్లో గోనెపల్లి, రాముని పట్ల, ఇబ్రహీంనగర్, మేడిపల్లి, అనంతసాగర్, రామంచ, చంద్లాపూర్, మైలారం, చెలుకలపల్లి, గంగాపూర్, విఠలాపూర్ తదితదిర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వైభవంగా జరుపుకున్నారు.

**నంగునూరులో...**

నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా సద్దుల బతుకమ్మ జరుపుకున్నారు. వివిధ రకాల పూలు కోసుకొచ్చి అందంగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మను పూజించి బతుకమ్మ ఆడారు. ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. మండలంలోని ముంద్రాయి, నర్మెట్ట, నంగునూరు, అక్కన్నపల్లి, పాలమాకుల, రాజగోపాల్‌పేట, నాగరాజుపల్లి, తిమ్మాయిపల్లిలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

**కొముురవెల్లిలో...**

మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలను సోమవారం మహిళలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలను అందంగా పేర్చి గౌరవమ్మను పూజించి ప్రధాన వీధుల్లో పెట్టి లయబద్దంగా చప్పట్లు చరుస్తూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. అనంతరం గ్రామ శివారుల్లోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మండల పరిధిలోని కొముురవెల్లి, తపాసుపల్లి, గౌరవారం, ఐనాపూర్, రాసులాబాద్, లెనిన్‌నగర్, ఐనాపూర్, గురవన్నపేట, కిష్టంపేట తదితర గ్రామాల్లో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కాగా మల్లన్న అలయం వద్ద బతుకమ్మ స్థలంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మపాటలతో సంబరాలు జరుపుకున్నారు.

**బెజ్జంకిలో...**

మండలంలోని ఆయా గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా అలంకరించి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

**మిరుదొడ్డిలో...**

మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో మహిళలు తీరొక్క పూలతో అందంగా పెద్ద బతుకమ్మ పేర్చి అయా గ్రామాల్లో చావిడిల వద్ద వీధులలో బతుకమ్మ అడి పాడారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి అయా గ్రామాల్లోని చెరువులో పోయిరా బతుకమ్మ అంటూ చల్లంగా అశీర్వదించు అంటూ మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అయా గ్రామాల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువుల వద్ద పిల్లలు, పెద్దలు, మహిళలు సందడి కోలాహలం నెలకొంది.


సిద్దిపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కొమురవెల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


పెద్దకోడూరులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## ముగిసిన బ్లాక్‌హాక్స్ వర్శిటీ వాలీబాల్ లీగ్



గెలుపొందిన విజేతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** ప్రైమ్ హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ వర్శిటీ వాలీబాల్ లీగ్‌లో సిల్వర్ వోక్స్, డిపిఎస్ నాచారం జట్లు చాంపియన్లుగా నిలిచాయి. ఆరు వారాల పాటు సాగిన స్కూల్ లీగ్ సోమవారం యూసుఫ్‌గూడలోని ఇండోర్ స్టేడియంలో ఫైనల్స్‌తో ముగిసింది. బాలికల విభాగం ఫైనల్లో సిల్వర్ వోక్స్ 30తో చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్‌పై ఘన విజయం సాధించింది. బాలుర విభాగం ఫైనల్లో ది గాడియం స్కూల్‌పై 31తో డిపిఎస్ నాచారం గెలుపొందింది. ప్రొఫెషనల్ స్థాయి నైపుణ్యాలు ప్రదర్శించిన విజేతలను హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ యజమానికి అభిషేక్ రెడ్డి కంకణాల అభినందించారు.

## కూకట్‌పల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



అతిపెద్ద బతుకమ్మతో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు

**కూకట్‌పల్లి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు కూకట్‌పల్లిలో గత తొమ్మిది రోజుల నుండి ఘనంగా జరుగుతున్నాయి. సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని పోటాపోటీగా కూకట్‌పల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున బతుకమ్మలను ఏర్పాటు చేసి పవిత్రంగా పూజలు చేసి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తు వస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కూడా కూకట్‌పల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కూకట్‌పల్లికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కురుమయ్య గారి కొండలరావు, ఎమ్మెల్సీ కుర్మయ్య గారి నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అతిపెద్ద బతకమ్మ పలువురుని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఇంటి నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా తీసుకువెళ్లి కూకట్‌పల్లి హనుమాన్ టెంపుల్ దగ్గర పెట్టి బతుకమ్మ చుట్టూ ఆటలు ఆడి పాటలు పాడి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తదనంతరం ఐడియల్ చెరువుకు నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు వ్యాపార వాణిజ్యవేతలు పాల్గొన్నారు.

## బతుకమ్మకుంటపై తనకు న్యాయం జరుగుతుంది

### ఆశాభావం వ్యక్తం చేసిన ఎడ్ల సుధాకర్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** బతుకమ్మకుంట స్థలాన్ని తాను కబ్జా చేసినట్లు హైడ్రా తప్పుడు ఆరోపణలు చేస్తుందని, నా సొంత స్థలాన్ని హైడ్రానే కబ్జా చేసిందని అంబర్‌పేట నియోజకవర్గం బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి ఆరోపించారు. నేను కబ్జా చేస్తే న్యాయస్థానాల్లో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. సోమవారం అంబర్ పేట చే నంబర్ లోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం ఉంది కదా అని, దౌర్జన్యంగా నా స్థలంలో కుంటగా అభివృద్ధి చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.తన ఇంటి చుట్టూ పోలీసులను మోహరించి బతుకమ్మ కుంటను ప్రారంభించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తనను రెచ్చగొట్టే విధంగా మాజీ ఎంపీ విహెచ్ సీఎం రేవంత్‌రెడ్డిని తన ఇంటి ముందు నుంచి ర్యాలీగా బతుకమ్మకుంట వద్దకు వెళ్లారని ఆరోపించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఒక అధికారిలా కాకుండా రాజకీయ నేతల మాట్లాడడం దారుణం అని పేర్కొన్నారు. తాను బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై పూలు చల్లినట్లు పరోక్షంగా నా పేరు ప్రస్తావించకుండా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం శోచనీయమన్నారు. తాను విహెచ్, అతని అనుచరులపై అంబర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, ఫిర్యాదు చేసిన తననే పోలీసులు హౌస్ అరెస్ట్ చేసి ఇంటి చుట్టూ మోహరించారని పేర్కొన్నారు. అదేవిధంగా అంబర్‌పేట బిఆర్ ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హైడ్రాను, ముఖ్యమంత్రిని పొగడ్తలతో ముంచేత్తడం దారుణం అన్నారు.బతుకమ్మ కుంట విషయంలో తనకు న్యాయం జరుగుతుందని సుధాకర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## తిలక్‌వర్మ ఆటతీరును ప్రశంసించిన లోక్‌జనశక్తి పార్టీ నేతలు



భెల్ టౌన్‌షిప్‌లోని తిలక్‌వర్మ నివాసప్రాంతంలో కేక్‌కట్‌చేసిన స్థానికులు, లోక్‌జనశక్తి పార్టీ నాయకులు సురేందర్ తదితరులు

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** ఉత్కంఠభరితంగా సాగిన ఇండియా,పాక్ క్రికెట్ మ్యాచ్‌లో తిలక్‌వర్మ ఆటతీరుతో విజయం సాధించటం ఎంతో గర్వంగా ఉందని తెలంగాణ రాష్ట్ర లోక్ జనశక్తి పార్టీ లేబర్ సెల్,జనశక్తి మజ్దూర్ సభ అధ్యక్షులు సురేందర్ హర్షం వ్యక్తం చేశారు.ఆసియా కప్ సిరీస్‌లో పాకిస్తాన్, భారత్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అధ్భుతమైన ఆటతీరును కనబరచి భారత్‌ను విజయతీరాలకు చేర్చిన బిహెచ్ఈఎల్ నివాసి తిలక్‌వర్మ ఆటతీరుపై స్థానికులు ప్రశంసల జల్లును కురిపించారు. తెలంగాణ రాష్ట్ర లోక్ జనశక్తి పార్టీ లేబర్ సెల్,జనశక్తి మజ్దూర్ సభ అధ్యక్షులు సురేందర్ కాంట్రాక్ట్ కార్మికుల మధ్యన కేక్ కట్‌చేసి విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సురేందర్ మాట్లాడుతూ.. క్రికెటర్ తిలక్ వర్మ బిహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో నివాసం ఉం డి టౌన్‌షిప్ పాఠశాలలో చదువుకుని ఇక్కడ నుంచే క్రికెట్ ఆట నేర్చు కుని నేడు దేశజట్టులో కీలకంగా మారటం తమకు ఎంతో ఆనందంగా ఉందని కొనియాడారు. ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఆటలో తిల క్ వర్మ అత్యద్భుత ఆటతీరు విజయానికి చేరువ చేయటం గర్వంగా ఉందనా న్నరు. ఈ సందర్బంగా తిలక్‌వర్మ కుటుంబ సభ్యులకు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేకంగా అభినందనలను



గోల్నాక డివిజన్‌లో డీసీపీ ఆఫీస్ వద్ద ఉన్న నాగదేవత ఆలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



బోయిన్‌పల్లిలో దుర్గామాతకు పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు



ఏఎస్ రాజు నగర్ వద్ద దుర్గ మాత పూజలో పాల్గొన్న టీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...



గుడిమల్కాపూర్ బాలాజీ నగర్ లో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్.



గుడిమల్కాపూర్ జాఫర్ గూడ లో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి యువ నాయకులు గంజి రఘునాథ్



బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ శ్రీ దుర్గా భవాని నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ నరేంద్ర



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



గంధంగూడలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ తదితరుల దృశ్యం



బోరబండ శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, కార్పోరేటర్ బాబా ఫసియుద్దీన్.



అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్



పాతబస్తీ పూలబండ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద క్రాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకులు బి.రమేష్ యాదవ్,అసోసియేషన్ ప్రతినిధులు



నందిముస్లాయిగూడలో జరిగిన శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో పాల్గొన్న కిషన్‌బాగ్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు సాయి కిరణ్,ఎస్‌సిఆర్‌పి సొసైటి సభ్యులు



శ్రీ భూలక్ష్మీ దేవాలయంలో అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్న బేగంపేట సీఐ సైదులు.



వాంబే కాలనీలో జరిగిన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



నల్లకుంట అమ్మవారి మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న స్థానిక పోలీసుస్టేషన్ సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ కె.మారుతి ప్రసాద్

# నగరంలో ఘనంగా దేవినవరాత్రి ఉత్సవాలు

## ప్రజా సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుంది

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త** ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా ప్రజా సంక్షేమ పథకాలను హామీలను వాగ్దానాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసుకుంటూ వస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. దళితులు గిరిజనులు మైనార్టీలు వెనకబడిన తరగతుల ప్రజల క్షేమం సంక్షేమం కోరే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఎన్నికల్లో 42 బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేసిన సందర్భంగా కూకట్‌పల్లి పురపాలక సంస్థ కార్యాలయం వద్ద బండి రమేష్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. ఇందిరమ్మ ఆశయాలను రాజీవ్ గాంధీ ఆలోచనలను సోనియమ్మ సూచనలను రాహుల్ గాంధీ మార్గదర్శకాలను ఆచరిస్తూ బిసి ప్రజలంతా ఎన్నో ఏండ్ల నుండి ఎదురు చూస్తున్న 42 శాతం రిజర్వేషన్లు ప్రతిపక్షాలు దాన్ని అమలుకు నోచుకోకుండా ఎన్ని అడ్డంకులు సృష్టించినా న్యాయ పరంగా ఎన్ని అవరోధాలు ఎదురైనా అన్నిటిని ఎదుర్కొని మన రేవంత్ సర్కార్ ఇచ్చిన మాటకు



సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీ పాలాభిషేకం చేస్తున్న బండి రమేష్

కట్టుబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం జీఓ జారీ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం అని ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ తపించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు, తూము సంతోష్, గోపిశెట్టి రాఘవేందర్, బాకీ, సలీం, మధు, నయీమ్, నరసింహ యాదవ్, తోటరాజు, చున్నుపాష, సచిన్, తోటరాజు, కల్పన, జోజమ్మ, సంధ్య, క్రిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఉన్నామా? నియంతృత్వంలో ఉన్నామా? : కార్తిక్‌రెడ్డి

**నార్సింగి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ఉన్నామా? నియంతృత్వంలో ఉన్నామా? అని రాజేంద్ర నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి పట్లోళ్ల కార్తిక్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం గచ్చిబౌలిలోని మైండ్‌స్పేస్ వద్ద జరుపతలపెట్టిన బిఆర్ఎస్ నిరసన కార్యక్రమాన్ని పోలీసులు ఎక్కడికక్కడే అడ్డుకున్నారు. నాయకులందరిని అరెస్టు చేసి నార్సింగి, రాయదుర్గం, మాదాపూర్, గచ్చిబౌలి పోలీసు స్టేషన్లకు తలరించి, సొంత పూచికత్తుపై వదలి పెట్టారు. ఈ సందర్భంగా కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ నిరసన తెలుపుకునే హక్కును రాజ్యాంగం కల్పించిందని, తెలంగాణలో ప్రభుత్వ పెద్దలు ఆ హక్కును కాలరాస్తున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడం, ప్రజల పక్షాన పోరాటం చేయడం ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు చేయడం ప్రతిపక్షాల పని అని, దీన్ని సర్కారు అణిచివేయాలని చూడడం సిగ్గుచేటన్నారు. గచ్చిబౌలిలోని మైండ్‌స్పేస్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేస్తే దాన్ని అర్థాంతరంగా నిలిపివేసి, ఇంకా భవనాలే లేని, ప్రజలే లేని న్యూ సిటీలో మెట్రో రైలు పనులు చేస్తామని సీఎం ప్రకటించడం సిగ్గుచేటన్నారు.



పోలీసు స్టేషన్‌లోనే జైతెలంగాణ నినాదాలు చేస్తున్న నార్సింగి మున్సిపల్ బిఆర్ఎస్ నాయకుల దృశ్యం

రాజేంద్రనగర్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందే మెట్రో ప్రాజెక్టును ఆపివేయడం ఈ ప్రాంత ప్రజలకు తీరని ద్రోహం చేయడమేనని తెలిపారు. ప్రజలందరిని ఈ విషయంలో చైతన్యవంతులను చేసి, కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ది చెబుతామని కార్తిక్‌రెడ్డి స్పష్టం చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, విష్ణువర్ధన్‌రెడ్డి, నాగరాజు, నాయకులు అండె లక్ష్మణ్, ముక్తార్ పాషా, నరసింహా, మహేష్, శ్రీకాంత్‌రెడ్డి, సాయిగణేష్, మైపాల్, సంతోష్, వీరేష్, కార్తిక్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ మ్యాచ్‌లకు రండి

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, క్రీడామంత్రి శ్రీహరి, మాజీ మంత్రి కెటిఆర్‌కు ఆహ్వానం

**హైదరాబాద్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) 4వ సీజన్ పోటీలు అక్టోబర్ 2 నుంచి గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియం వేదికగా జరగనున్నాయి. ప్రైమ్ వాలీబాల్ లీగ్‌లో ఆతిథ్య హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ ( హెచ్‌బిహెచ్) మ్యాచ్‌లకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, మాజీ మంత్రి కేటీఆర్‌ను హెచ్‌బిహెచ్ యజమాని అభిషేక్ కంకణాల మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. కిషన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కేటీఆర్‌ను సోమవారం వారి కార్యాలయాల్లో కలిసి బ్లాక్‌హాక్స్ గిఫ్ట్ బాక్స్‌తో పాటు ప్రత్యేకంగా రూపొందించిన జెర్సీలు, క్యాప్‌లను అభిషేక్ రెడ్డి బహూకరించారు. దసరా పండుగ రోజు జరిగే లీగ్ ఆరంభ మ్యాచ్‌లో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్, కాలికట్ హీరోస్ తలపడనున్నాయి.

## సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ : రాజేష్



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న రాజేష్

**కొంపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త** తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ అని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాజేష్ అన్నారు. సోమవారం దసరా నవరాత్రి, బతకమ్మ ఉత్సవాలు రాజేష్ ఆధ్వరనయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్, లెనిన్ నగర్, మక్దూమ్ నగర్, ఇన్నాపూర్ ప్రజలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లోనే ప్రత్యేకతను చాటుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## సామాజిక వివక్షత పై పోరాడిన భాగ్యరెడ్డి వర్మ

### -మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి



ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** అంబేద్కర్ కన్నా ముందే దళితులపై జరుగుతున్న సామాజిక వివక్షత పై పోరాడిన భాగ్య రెడ్డి వర్మ బడుగు బలహీల వర్గాల ఆశా జ్యోతి అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని గుండవరపు హనుమంత రావు కళా వేదిక పై గాన సభ నిర్వాహణలో జరుగుతున్న ఎందరో మహనుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా భాగ్య రెడ్డి వర్మ యాది లో సంస్కరణ సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల నరసింహ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన భాగయ్య తదుపరి కాలం లో రెడ్డి గా పేరు మార్పు చేసుకున్నారు అని చెప్పారు దళితులను ఏకత్రాటి పైకి తీసుకుని వచ్చేందుకు అది హిందూ గా గుర్తించాలనీ ఉద్యమించారు అని వివరించారు విద్య మాత్రమే దళితులను ఉన్నత స్థాయికి తీసుకు వెడుతుందనీ చాదర్ఘాట్ వద్ద అది హిందూ కేంద్రం నుంచి 26 ప్రాథమిక పాఠశాల లు ఆరంభించి దళిత పిల్లలను చదువు పై ఆసక్తి కల్పించారు అని నరసింహ రెడ్డి తెలిపారు సమాజం లో వున్న అంధ విశ్వాసాలు వ్యతిరేకం గా బాల్య వివాహాలు రద్దు పై పోరాటం వితంతువుల పునర్వివాహం ను ప్రచారం చేశారు అన్నారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో యువ కళా వాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీ నారాయణ,సంఘ సేవకుడు నైషధం సత్యనారాయణ గాయని అన్నపూర్ణ పాల్గొన్నారు.

## ప్రకృతితో మానవ బంధాలకు బతుకమ్మ వేడుకే నిదర్శనం : గోదావరి అంజిరెడ్డి



మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న నిర్వాహకులు భీమని విజయలక్ష్మీ

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** ప్రకృతితో మానవ అనుబంధానికి బతుకమ్మ వేడుక ఓ ప్రతీకగా, నిదర్శనంగా నిలుస్తుందని బీజేపీ సంగారెడ్డిజిల్లా మహిళా మోర్చా అధ్యక్షులురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభికాలనీలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భీమని విజయలక్ష్మీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హజరైన గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ. పూలను పూజించే పండుగ బతుకమ్మ పర్వదినాన్ని తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకోవడం హర్షనీయమన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలకు నిర్వాహకురాలు భీమని విజయలక్ష్మీ పసుపు,కుంకుమలతో పాటు చీరలను వాయినంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి మహిళా మెర్చా నాయకురాళ్లు రాధామూర్తి, పద్మ, రేణుక, గాయత్రి, మహేశ్వరీ, కాంచన కృష్ణ, వినీత సింగ్, స్నిగ్ధలతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## కొండల్‌రెడ్డికి సామాజిక సేవా యాక్టివ్ ఐకాన్ అవార్డు



అవార్డును అందుకున్న మదర్‌సేవాసమితి ఛైర్మన్ బద్దం కొండల్‌రెడ్డి

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** శేరిలింగంపల్లి మదర్‌సేవాసమితి ట్రస్ట్‌ఛైర్మన్ బద్దం కొండల్‌రెడ్డి ఉత్తమ సామాజిక సేవ యాక్టివ్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలో గత 15ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా నోట్‌పుస్తకాలు,బ్యాగులు,క్రీడా సామాగ్రిని అందిస్తూ తన వితరణ చాటుకుంటున్నారు. సమాజాన్ని కలుషితం చేస్తున్న ప్లాస్టిక్‌ను నివారించే కార్యక్రమంలో భాగంగా గన్నీ బ్యాగులను 2016 నుంచి ప్రజలకు పంపిణీ చేస్తూ సేవలందిస్తున్న నేపథ్యంలో తెలంగాణ గ్రీన్ సొసైటీ ద్వారా కొండల్‌రెడ్డి ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డును అందుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి తెలంగాణ గ్రీన్ సొసైటీ వారు ఉత్తమ సామాజిక సేవా యాక్టివ్ ఐకాన్ అవార్డును అందిచంటం సంతోషదాయకమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు ఇతోధికంగా తమవంతు సేవ చేస్తానన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

**నార్సింగి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గంను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా మీరంపల్లి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా పరమతి సతీష్, కోశాధికారిగా ఆకుల మహేష్, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం, శ్రీనివాస్, అంజయ్య, సంయుక్త కార్యదర్శులుగా శ్రీకాంత్, శివకుమార్, సహాయ కోశాధికారులుగా ఉమేష్, జగన్, న్యాయ సలహాదారులుగా జగన్నాథం, ఆనందం, వెంకటేష్, చైర్మన్‌గా ఆంజనేయులు ఎంపికయ్యారు. ఈ సందర్బంగా సంఘం నూతన అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ మున్నూరు కాపులు అనైక్యత కారణంగా విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో చాలా వెనుబడి ఉన్నారన్నారు. మున్నూరు కాపుల సంక్షేమానికి, ఐక్యతకు నూతన కమిటీ రేయింబవళ్లు కష్టపడుతుందన్నారు. పేద మున్నూరు కాపు బిడ్డలకు ఉన్నత చదువులు చదించేందుకు ఆర్థికంగా స్థిరపడ్డ మున్నూరు కాపులు చేయూతనిచ్చేలా కృషి చేస్తామన్నారు. బండ్లగూడ కార్పొరేషన్‌లో ఉన్న ప్రతీ మున్నూరు కాపు కులస్థుడి గడపకు వెళ్తామని, అందరిని చైతన్యం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలన్నీ పేద మున్నూరు కాపులకు వర్తింపచేస్తామని ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ బాధ్యతను నాకు అప్పగించిన పెద్దలందరికి కృతజ్ఞతలు తెలుపున్నానని పేర్కొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు



ఎర్రగడ్డ ఒవైసీ గ్రౌండ్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్.

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని బీఆర్ఎస్ అభ్యర్థి సునీతా మాగంటి గోపినాథ్ అన్నారు. ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని ఓవైసి గ్రౌండ్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఎర్రగడ్డ ఇన్‌చార్జ్ ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు,లక్ష్మారెడ్డితో పాటు మాగంటి సునీతా గోపినాథ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మను ఆడారు. అనంతరం మహిళలకు బహుమతులను చీరలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అద్యక్షులు సంజీవ, షరీఫ్ ఖురేషి, జావేద్, సయ్యద్ రసూల్, సర్దార్, బాలు, పోతురాజు నర్సింగరావు, శ్రీకాంత్, కళ్యాణి, ఉష, ప్రవీణ, సైదమ్మ, యాదమ్మ, సుజాత, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా భక్తిశక్తి కూచిపూడి నృత్యరూపకం

**రవీంద్రభారతి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** చెడుపై మహావిజయమే శ్రీదుర్గా నవరాత్రోత్సవాలని భక్తిశక్తి కూచిపూడి పేరున నృత్యరూపక శైలిలో నాట్యగురు వీణామూర్తి విజయ్ శిష్యబృందం ప్రదర్శించి ఆకట్టుకుంది. తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నేటి నుండి 3రోజులపాటు జరుగుతున్న బతుకమ్మ సంగీత నృత్యోత్సవాల్లో భాగం తొలిరోజు ముందుగా భక్తిశక్తి కూచిపూడి నృత్యరూపకం, సిద్ధేంద్రయోగి మాధవాచార్యులు ఉడిపి మఠం నుండి భాగవతం ఆధారంగా శివతరంగం డా. వీణామూర్తి నృత్యదర్శకత్వంలో ప్రదర్శించి ఔరా అనిపించారు. తదుపరి త్యాగరాజ అమరకృతి బాలకనక మాయచెలను నర్తకి శ్యామకృష్ణ ముగ్ధమనోహరంగా ప్రదర్శించింది. గద్వాల్‌కు చెందిన కళాకారుల నవదుర్గ తోలుబొమ్మలాట ఆహుతులను తన్మయుల్ని చేసింది. ఈ కార్యక్రమంలో అకాడమీ ఛైర్‌పర్సన్ ఆచార్య అలేఖ్య పుంజాల, మార్గదర్శి ఎండి శైలజకిరణ్ ముఖ్యఅతిథులుగా పాల్గొని నేటి ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులను ఘనంగా సత్కరించారు.

## స్త్రీ మనోభావ లాసవిన్యాస వ్యక్తీకరణే ముదిర కవితా సంపుటి



ముదిర కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న రాజ్యలక్ష్మి, లక్ష్మీభవాని, శ్రీదేవిరెడ్డి, అనురాధ, శ్రీదేవి, లావణ్య, మల్లీశ్వరి తదితర ప్రముఖులు

**రవీంద్రభారతి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** శిథిలా నరకబడుతున్నా తనను తాను మొలిపించుకునే సున్నితమైన స్త్రీ అద్భుత మనోభావ లాసవిన్యాస వ్యక్తీకరణతో నిండినదే ముదిర కవితా సంపుటి అని ప్రముఖ వక్తలు అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రాజా వాసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుప్రసిద్ధ సాహితీవేత్త, భాషా పరిశోధకురాలు రాజావాసిరెడ్డి మల్లీశ్వరి రచించిన ముదిర కవితా సంపుటిని ప్రముఖ కవయిత్రులు, రచయిత్రులు, చరిత్ర పరిశోధకులు డా. వెలివోలు నాగరాజ్యలక్ష్మి, డా. వీరేపల్లి లక్ష్మీభవాని, డా. తంగెళ్ళ శ్రీదేవిరెడ్డి, డి.పి.అనురాధ, మూర్తి శ్రీదేవి, లావణ్య సైదీశ్వర్‌లు ఆవిష్కరించి మాట్లాడారు. ముదిర మల్లీశ్వరి 50వ రచనని, తన తల్లి సత్యవతీదేవి తలపులలో దీనిని ఆవిష్కరింపజేసుకోవడం శ్లాఘనీయమన్నారు. గజల్ కవయిత్రిగా పేరొందిన మల్లీశ్వరి స్త్రీ ఇతివృతంగా రచించిన గజళ్ళను లక్ష్మీభవాని, శాంతి నిర్మల ఆలపించి మైమరపించారు. ఈ సందర్భంగా డా. కోనేరు లక్ష్మిప్రమీలను తొలి తెలుగు చరిత్రకారిణి బిరుదుతోపాటు జీవన సాఫల్య పురస్కారంతో ఘనంగా సత్కరించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అతిథులును వివిధ బిరుదులతో ఘనంగా సన్మానించి శుభాభినందనలు తెలిపారు.



## త్వరలో దేవాలయాన్ని సందర్శిస్తా

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**కొమురవెల్లి, సెప్టెంబరు 29,ప్రభాతవార్త :** కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేసేలా పంచాయతీరాజ్ అధికారులను ఆదేశిస్తానని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. సోమవారం ఈవో టంకశాల వెంకటేష్ కలెక్టరేట్‌లో కలెక్టర్ హైమావతిని కలిసి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. 50 గదుల సత్రం, క్యూ కాంప్లెక్స్ నిర్మాణం పనులను కలెక్టర్‌కు వివరించారు. అనంతరం స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదం కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించారు. త్వరలో దేవాలయాన్ని సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలిస్తానని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న నాయకులు



కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరికృష్ణ

**సిద్దిపేట రూరల్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను రెపరెపలాడుతుందని నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, నంగునూర్ మండల పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్ ఆధ్వర్యంలో ఖానాపూర్ గ్రామానికి చెందిన పలువురు నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఇన్‌చార్జి హరికృష్ణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా పాలనలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధి, పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మల యాదగిరి, కరెడ్ల వెంకటరెడ్డి, ఘణపురం రమేష్, అనుముల జైపాల్‌రెడ్డి, ఘనపురం కరణ్ పాల్గొన్నారు.

## గుంతలను పూడ్చిన పోలీసులు



జాతీయ రహదారిపై గుంతలను పూడుస్తున్న దృశ్యం

**చేర్యాల, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన వర్షాలకు సిద్దిపేట, జనగామ జాతీయ రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో పోలీసుల ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. సోమవారం సిఐ శ్రీను,ఎస్సై నవీన్ సంబంధిత రోడ్డు కాంట్రాక్టర్‌తో మాట్లాడి డస్టు, కంకర తెప్పించి కొత్త బస్టాండ్ నుండి గాంధీ చౌరస్తా వరకు గుంతలను పూడ్చారు. వాహనాదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు చేపట్టారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని వారు తెలిపారు. ఈ సందర్భంగాప్రజలు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మర్కుక్ నూతన తహసీల్దార్‌గా సరిత

**మర్కుక్, సెప్టెంబరు 28 (ప్రభాతవార్త):** నంగునూరు మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన సరిత మర్కుక్ మండలానికి బదిలీపై వచ్చారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన ప్రవీణ్‌రెడ్డి దూల్‌మిట్టకు బదిలీ అయ్యారు. మర్కుక్ మండలానికి నూతన తహసీల్దార్‌గా వచ్చిన సరిత బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలకు, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని తెలిపారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ



లకుడారంలో 9వ రోజు సద్దుల బతుకమ్మ అడుతున్న మహిళలు

**కొండపాక, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లోని అన్ని గ్రామాల్లో మహిళలు 9వ రోజు సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో రంగురంగుల బతుకమ్మలను పేర్చి, కొత్త బట్టలు కట్టుకొని సంతోషంగా పాటలు పాడుతూ అడుకున్నారు. డిజె చప్పులు, కోలటాలు, దాండియ అటలు కాకుండా తెలంగాణ సంప్రదాయన్ని పాటిస్తు రామా..రామా ఉయ్యాలో అంటు మహిళలు, చిన్నారులు, బాలికలు పాడుతూ రాత్రి బతుకమ్మలను, గౌరమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు. అనంతరం చెరువుల దగ్గర మహిళలు ఒకరికొకరు పసుపు రాసుకుంటు పలహారాలను పంచుకున్నారు.

## దుర్గామాతకు ఒడిబియ్యం సమర్పణ

**చేర్యాల, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** దుర్గామాతకు 108 మంది మహిళలచే 108కిలోల బియ్యాన్ని సమర్పించారు. పట్టణంలోని చావటి వద్ద ఉన్న దుర్గామాతకు దేవి స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సరస్వతి రూపంలో అమ్మవారిని పూజించారు.అనంతరం ఒడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## పేద కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ చేయూత

**గజ్వేల్ టౌన్, సెప్టెంబరు 28 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన భునారి నరేందర్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందాడు. అతడికి భార్య రేవతితో పాటు ఇద్దరు కుమారులు రాజు, వరుణ్, కూతురు లిఖిత ఉన్నారు. ఇంటి పెద్దను కోల్పోయి దయనీయస్థితిలో ఉన్న నరేందర్ కుటుంబం విషయాన్ని చెలిమి ఫౌండేషన్ సభ్యుడు తులసిదాస్ ద్వారా తెలుసుకున్న ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.3,500 విలువైన నిత్యావసర సరుకులతోపాటు రూ.11,500 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో చెలిమి ఫౌండేషన్ అధ్యక్షుడు మంగిలిపల్లి కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాగపురి రమేష్, సహాయ కార్యదర్శి చేపూరి సంతోష్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, తంగెళ్లపల్లి భగవంత్, చిందం సుభాష్, గుర్రం తులసిదాస్, టెంటు నర్సింలు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు



పెద్ద సంఖ్యలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బతుకమ్మ వేడుకలు జరుపుకుంటున్న మహిళలు



బతుకమ్మ అటలు ఆడుతున్న మహిళల



బతుకమ్మ ఆడుతున్న మహిళలు

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**

సద్దులబతుకమ్మ పండగసంబరాలను మహిళలు భక్తి శ్రద్ధలతో నియమనిష్ఠలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు నర్సాపూర్ పట్టణంలోని శివాలయం వద్ద, చిల్డ్రన్ పార్క్‌లో, దేవాలయాల వద్ద మహిళలు బతుకమ్మలను ఒక్కచోటచేర్చి బతుకమ్మపాటలు పాడుతూ లయబద్ధంగా బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ ఘాట్ల వద్దకు వెళ్లి మహిళలందరూ బతుకమ్మలను సాగనంపారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**

జహీరాబాద్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని రాచన్నపేట, దత్తగిరికాలనీ, వసంత్‌విహార్ తదితరకాలనీల్లో బతుకమ్మలను కాలనీల్లోని ప్రధానకూడలిలో ఒకచోట చేర్చి మహిళలు సామూహికంగా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో శకుంతల, కాలనీమహిళలు శోభమ్మ, పుణ్యమ్మ, సావిత్రి, జయశ్రీ, సంగీత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో...**

**వెల్దుర్తి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**

బతుకమ్మ పండుగలోభాగంగానే మండల కేంద్రమైన వెల్దుర్తిలో సద్దుల బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. మహిళలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా విద్యుత్‌దీపాలతో గ్రామపంచాయతీ కార్యదర్శి బలరాంరెడ్డి అలంకరించి సౌకర్యాన్ని కల్పించారు.

**ఫైజాబాద్‌లో...**

**చిలిపిచెడ్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**

సద్దుల బతుకమ్మ సంబురాలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. చిలిపిచెడ్ మండలకేంద్రంతోపాటు అన్నిగ్రామాలలో సోమవారం అట్ల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. చేగుంటలోని హనుమాన్ దేవాలయం వద్ద దాండియా కార్యక్రమాన్ని నిర్వహించగా యువతులు పెద్దసంఖ్యలో హాజరై దాండియాలో పాల్గొన్నారు. బొడ్డెమ్మతో మొదలైన బతుకమ్మ సంబరాలు ఎంగిలిపూల బతుకమ్మ అట్ల బతుకమ్మతో ఒకరోజు విరామం పాటిస్తారు. తర్వాతిరోజు సద్దుల బతుకమ్మ సంబురాలను మహిళలు ఘనంగా జరుపుకుంటారు.



పౌరసరఫరాలశాఖ కమిషనర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

## పౌరసరఫరాలశాఖ నూతన కమిషనర్ స్టీఫెన్ రవీంద్రను కలిసిన రాష్ట్ర రా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** రాష్ట్ర పౌరసరఫరాలశాఖ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన స్టీఫెన్ రవీంద్రను రాష్ట్ర రా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదారాబాద్‌లోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గణపతిరెడ్డి, ఉపాధ్యక్షులు బాశెట్టి బుచ్చిరాంలు, ప్రతినిధులు రామకృష్ణరావు, చిన్నకోడూరు గోవిందారం శ్రీనివాస్, రాష్ట్రంలోని అన్ని జిల్లాల రా రైస్‌మిల్లర్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలకు వ్యాక్సినేషన్

**గజ్వేల్ టౌన్, సెప్టెంబరు 28(ప్రభాతవార్త):** ప్రపంచ రేబిస్ దినోత్సవం లో భాగంగా ఆదివారం వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్, యానిమల్ హస్బందరీ డిపార్ట్‌మెంట్ డాక్టర్ టి.రమేష్‌బాబు, గజ్వేల్ అదనపు సిఐ ముత్యంరాజుల ఆధ్వర్యంలో వీధి కుక్కలకు, పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా వ్యాక్సినేషన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా వ్యాక్సినేషన్ వేయించాలని తెలిపారు. ఒకవేళ రేబిస్ వ్యాధి వచ్చినా దానికి చికిత్స లేదని, కావున అందరూ రేబిస్ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో సద్దుల బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ అటలు ఆడుతున్న మహిళలు

**నర్సాపూర్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** సద్దుల బతుకమ్మ పండగ సంబరాలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నర్సాపూర్ పట్టణంలోని శివాలయం వద్ద, చిల్డ్రన్ పార్క్‌లో, దేవాలయాల వద్ద మహిళలు బతకమ్మలను ఒక్కచోట చేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ లయబద్ధంగా బతుకమ్మ ఆటలు ఆడారు. ముందుగా ఈ బతుకమ్మలను తీరొక్క పువ్వులతో గుణకపువ్వు, తంగేడి పువ్వు బంతిపూలతో కాకుండా రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి తయారుచేశారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటలాడుతూ రాయరావు చెరువు వద్ద ఉన్న హనుమాన్ ఆలయం వద్ద సద్దుల బతుకమ్మలను మరోసారి పెట్టి ఆటలాడుకుని బతుకమ్మ ఘాట్ల వద్దకు వెళ్లి మహిళలందరూ బతుకమ్మలను సాగనంపారు. పోపో బతుకమ్మ పొరుగింటికి మల్లొచ్చేసారికి మా ఇంటికి అంటూ బతుకమ్మలను నీటిలో వదులుతూ ఆనందంగా సాగనంపారు.ఈ ఘాట్ల వద్ద మున్సిఫల్ అధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించారు. ఇదిలా ఉండగా మండల పరిధిలోని గ్రామాల్లో సైతం మహిళలు రకరకాల పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి చావడీల వద్ద కూడలిల వద్ద బతుకమ్మ ఆటలు ఆడుకొని అత్యంత భక్తిశ్రద్ధలతో గౌరమ్మలను పూజించి గ్రామాల్లోని ఆ స్థానిక చెరువుల్లో బతకమ్మలను విడిచి సాగనంపారు. ఈ మేరకు నర్సాపూర్ పట్టణంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు

**వెల్దుర్తిలో...**

**వెల్దుర్తి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అతీతంగా బతుకమ్మ పండుగను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో తీరక పూలతో ఏర్పాటు చేస్తారు. గుణగపువు. తంగేడు పువ్వు. బంతి పువ్వు. లే కాకుండా తీరక పూలతో బతుకమ్మను తయారుచేసి గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా నిలకొల్పి బతుకమ్మ ఆటపాటలతో మహిళలు అత్యంత బుద్ధి చంద్రులతో ఆడుకుంటారు. ఇందులో బాగానే మండల కేంద్రమైన వెల్దుర్తిలో సుమారు నాడు సద్దుల బతుకమ్మ సంబరాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు నూతనవస్త్రాలు ధరించి బతకమ్మ ఉయ్యాలో... అంటూ ఆటపాటలతో సంబరాలు నిర్వహించారు పిల్లలు పెద్దలు డి సంబరాలు పాల్గొని పాలుపంచుకున్నారు. మండలంలోని చర్లపల్లి వెల్దుర్తి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం గ్రామ చివరన గల కుడి చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా విద్యుత్‌దీపాలతో పంచాయతీ కార్యదర్శి బలరాం రెడ్డి విద్యుత్ అలంకరించి సౌకర్యాన్ని కల్పించారు.



బతుకమ్మ అటలు ఆడుతున్న మహిళలు



మాట్లాడుతున్న నరసింహారెడ్డి

## రెడ్డి సామాజిక వర్గానికి అన్నింటా అన్యాయమే

### -రెడ్డి జాగృతి సంఘం జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి

**గజ్వేల్ టౌన్, సెప్టెంబరు 29 (ప్రభాతవార్త):** రెడ్డి సామాజిక వర్గానికి రాజకీయంగా, విద్య, ఉద్యోగం ఇలా అన్నింటా అన్యాయమే జరుగుతుందని రెడ్డి జాగృతి సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో రెడ్డి జాగృతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పది మంది రెడ్డి రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు బాగున్నంత మాత్రాన రెడ్డి సామాజిక వర్గం మొత్తం బాగున్నట్టేనా అని ప్రశ్నించారు. రెడ్డి సామాజిక వర్గం మొత్తం ఏదో తప్పు చేసినట్టు విషం చిమ్ముతూ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నా, అవహేళన చేస్తున్నా ఏ ఒక్క రాజకీయ నాయకుడు ముందుకు వచ్చి మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. వారి స్వార్థ రాజకీయాలకోసం తమ ఆత్మగౌరవాన్ని అంగట్లో సరుకులా తాకట్టుపెట్టారని, ఇప్పుడు అన్ని రాజకీయ పార్టీలు వారి ప్రయోజనాల కోసమో, వ్యక్తిగత ప్రయోజనాల కోసమో జీవోలు జారీచేసి, మన పిల్లల భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేస్తున్నట్లు తెలిపారు. ఇంద్ర సహాని కమిషన్ ప్రకారం 50 శాతం రిజర్వేషన్లకు పైబడి చెల్లవని తెలిసి కూడ లేనిపోని అపోహాలు సృష్టించి వాళ్ళ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని చెప్పారు. మాకు రాజకీయాలు కాదు మా పిల్లల భవిష్యత్ ముఖ్యమని, విద్య, ఉద్యోగాలలో ఇప్పటికే చాలా నష్టపోయామని, 42 శాతం రిజర్వేషన్‌తో మా పిల్లల భవిష్యత్‌ను కోల్పోవాల్సి వస్తుందన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ వేసి పోరాడుతున్న బుట్టెంగారి మాధవరెడ్డికి అండగా ఉండాలని కోరారు. మన పోరాటం వ్యక్తుల పై కాదని, వ్యవస్థలో ఉన్న లోపాల మీదనేకానీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదన్నారు. ఆర్థిక, సామాజిక వెనకబాటు తనానికి రిజర్వేషన్‌లు కల్పించే విషయంలో ప్రభుత్వాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో రెడ్డి జాగృతి సంఘం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, కార్యదర్శి కాయత రవీందర్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ బాలకృష్ణారెడ్డి, సురేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ అటలు ఆడుతున్న మహిళలు

**గుమ్మడిదల సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం వార్డులోగల పకృతి నివాస్‌లో సోమవారం దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మలతో భారీ సంఖ్యలో హాజరైన బతుకమ్మ గీతాలకు అనుగుణంగా బతుకమ్మ ఆడినా మహిళలు ప్రకృతి నివాస్ లో వెళ్లి విరిసిన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు....అలరించిన జానపద గీతాలు ఈ సందర్భంగా ప్రకృతి నివాస్ కాలనీ అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రకృతిని ప్రేమిస్తూ.. పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పండగలలో బతుకమ్మ పండగ ప్రసిద్ధిగాంచినది అని అన్నారు. తెలంగాణ సాంస్కృతికకు అద్దం పట్టినట్టుగా జరుపుకునే దసరా పండుగ ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరి ఆనందంలో పాలుపంచుకుంటున్నామని అయన తెలిపారు.ఆడపడుచులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కుటుంబ సమేతంగా మహిళలు చిన్నారులు బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం జరిగిందని తెలిపారు.

## పత్తిపంటకు కాయ కుళ్లు తెగులు

**జోగిపేట, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** పత్తి పంటకు కాయ కుళ్లు తెగులుఉందని, దీనిని నివారించడానికి రైతులు వ్యవసాయాధికారుల సూచన మేరకు నత్రజని, ఎరువులను వాడాలని రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చింతకుంటలో పత్తిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు అధికంగా పడటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడినటున్ల ఆయన తెలిపారు. రైతులు సాయిలు, గోపాల్. మల్లేశం, రాములు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ బస్టాండ్ తనిఖీ చేసిన ఎస్సై

**నర్సాపూర్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ఎస్సై రంజిత్ కుమార్‌రెడ్డి సిబ్బందితో పోలీసు జాగిలాలతో బస్టాండ్, పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. మాదకద్రవ్యాలు ఏమైనా ఉన్నాయా అంటూ తనిఖీలు చేయడం జరిగింది అనంతరం బస్టాండ్ లో గల ప్రయాణీకులకు ప్రయాణ సమయంలో పాటించవలసిన నియమాలపై పలు సలహాలను సూచనలు ఇచ్చారు. అంతేగాక ప్రతి ఒక్క ప్రయాణికుడు తమ వదనద నున్న వెండి బంగారం , డబుబ్లఉ జాగ్రత్తగా ఉంచుకోవాలని అదేవిదంగా అపనిచవ్యక్తులను నమ్మవద్దని పలు జాగ్రత్తలు పాటించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి సూచించారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్..

**నర్సాపూర్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** పేకాట స్థావరం పై దాడి చేసి పేకాట రాయళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై రంజిత్ కుమార్‌రెడ్డి తెలిపారు. నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి శివారులోగల అనన్య ఫామ్‌హౌస్ వద్ద పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఐదు మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకోగా మరో ఆరుగురు పరారైనట్లు చెప్పారు. ఈ దాడుల్లో రూ.3800 నగదు, 6 మొబైల్ ఫోన్స్, ఒక షిఫ్ట్‌కార్, 104 పేకాటకార్డ్స్, రెండు బైకులు, 55 గేమింగ్ కాయిన్స్ వంటి వస్తువులను స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ ఎస్సై శ్రీనివాసరావు, టాస్క్ ఫోర్స్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే హారీష్‌రావు

## ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణది

### సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు

**కొండపాక, సెప్టెవంబరు 29, ప్రభతవార్త :** పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే హరిష్‌రావు అన్నారు. సోమవారం కొండపాక మండలపరిధిలోని మర్పడ్గ శ్రీవిజయదుర్గా సమేత సంతాన మల్లికార్జునస్వామి దేవాలయంలో అయన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బతుకమ్మ, దసరా పండగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప పండుగను జరుపుకుంటున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. తెలంగాణలోని అడబిడ్డలు ఈ పండుగను చాలా గొప్పగా జరుపుకుంటున్నారని తెలిపారు. అమ్మవారి అశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



చాట్లపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

**జగదేవ్‌పూర్, సెప్టెంబరు 29 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చాట్లపల్లి, వట్టిపల్లి, తీగుల్‌నర్సాపూర్, బస్వాపూర్ తదితర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయాన్నే బతుకమ్మను తయారు చేసేందుకు తంగేడు, గునుగుతో పాటు వివిధ రకాల పూలను సేకరించడానికి మహిళలు, పురుషులు తీసుకువచ్చి తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించారు. సాయంత్రం గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను పెట్టి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం చెరువుల వద్దకు తీసుకెళి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, పెద్దలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**మర్కుక్ మండలంలో...**



నర్సన్నపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

**మర్కుక్, సెప్టెంబరు 29 (ప్రభాతవార్త):** మండలంలో సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండే తీరొక్క పూలు తీసుకువచ్చి బతుకమ్మను అలంకరించి తమలపాకు పసుపుతో గౌరమ్మను తయారుచేసి నూతన దుస్తులు ధరించి గ్రామ కూడళ్లలో బతుకమ్మలను పెట్టారు. అనంతరం మహిళలతో పాటు చిన్నారులు బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. స్థానిక చెరువుల్లో బతుకమ్మను నిమజ్జనం చేయడంతోపాటు గౌరమ్మను ఒకరికొకరు పంచుకుంటూ బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అలాగే ప్రసాదాలను ఒకరికొకరు పంచుకున్నారు.

**ములుగు మండలంలో...**

**ములుగు, సెప్టెంబరు 29 (ప్రభాతవార్త):** మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజలు తంగేడు, గునుగు, బంతి పూలతో పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి గౌరి దేవతగా కొలుస్తూ బతుకమ్మలను గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో పెట్టి పాటలుపాడుతూ ఆటలు ఆడారు. వివిధ ప్రాంతాల నుండి ఆడపడుచులు గ్రామాలకు చేరుకొని బతుకమ్మ సంబరాలలో పాల్గొనడంతో గ్రామాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా బతుకమ్మ సంబరాల్లో పాల్గొని బతుకమ్మ ఆడిన అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. పండుగ సందర్భంగా చెరువుల వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.



నాగిరెడ్డిపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## సరస్వతి రూపంలో అమ్మవారు

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధి కొర్విపల్లిలోని ఆలయంలో దుర్గాదేవి అమ్మవారు సోమవారం సరస్వతి రూపంలో దర్శనమిచ్చారు. అంబాజీపేట, మడూర్, చిన్నశంకరంపేటలో మాలధార భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## నల్లపోచమ్మ ఆలయంలో చండీయాగం

**-పూజలు చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**మనూర్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బోరంచ గ్రామంలోని బోరంచ నల్లపోచమ్మ ఆలయ ఆవరణలో చండీయాగం సోమవారం నిర్వహించారు. బిచ్కుంద పీఠాధిపతి 108 సద్గురు సోమలింగశివాచార్య ఆధ్వర్యంలో పూర్ణాహుతి కార్యక్రమాలు ముగిసాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. పూర్ణాహుతిలో పాల్గొన్న దంపతులకు పీఠాధిపతి సోమలింగ శివాచార్య ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శివరుద్రప్ప, ఆలయకమిటీ చైర్మన్ మల్లన్న, నాయకులు భోజిరెడ్డి, పుల్లారెడ్డి, ఆలయధర్మకర్తలు సిద్దప్ప, దందు సిద్దప్ప, పెంటన్న, ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దుస్వామి, నాగేష్‌స్వామి, ప్రవీణ్‌స్వామి, ఆలయసిబ్బంది రమేష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్, భక్త దంపతులు, ఆయాగ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న సిద్దారెడ్డి



వర్క్‌షాప్‌లో ప్రతిభచాటిన సిద్దారెడ్డికి అవార్డు అందచేస్తున్న దృశ్యం

**మనూర్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
గంపా నాగేశ్వర్‌రావు స్థాపించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో లైన్ ట్రైనర్స్ అసోసియేషన్ నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలు రెండు రోజుల పాటు హైద్రాబాద్‌లోని సోమాజిగూడలో గల హోటల్ కత్రియాలో నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో మండలకేంద్రమైన మనూర్‌కుచెందిన గంపల సిద్దారెడ్డి పాల్గొని అద్భుత ప్రదర్శన కనబర్చిన బెస్ట్ పర్‌ఫార్మర్‌గా నిలిచి అవార్డు అందుకున్నారు. భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మరెన్నో కార్యక్రమాల్లో పాల్గొని ముందుకుసాగుతానని సిద్దారెడ్డి పేర్కొన్నారు. తనకు సహకరించిన కో-ఆర్డినేటర్ మహేష్ మిట్టపల్లి, మెంటర్ జనార్ధన్‌రెడ్డి, కో-మెంటర్ ఉపేంద్రచారీ, రమ్య, సుధా, దత్తులకు సిద్దారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో త్రినాధ్, సాయి ఆపేక్ష, నాగలక్ష్మి, అవరింద్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలే రైతులకు నిజమైన నేస్తం



పంటలను పరిశీలిస్తున్న సైంటిస్ట్ శ్వేత, వ్యవసాయాధికారులు

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సాగుతో అధిక దిగుబడి సాధించవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ వ్యవసాయ శాస్త్రవేత్త శ్వేత అన్నారు. సోమవారం నాణ్యమైన విత్తనం.. రైతన్నకు నేస్తంలో భాగంగా సోమవారం చిన్నశంకరంపేట మండలంలోని కొర్విపల్లిలో, మండల వ్యవసాయాధికారి లక్ష్మీప్రవీణ్‌తో కలిసి పంటలను పరిశీలించారు. పంటలు చీడపీడలు లేకుండా నాణ్యతగా ఉన్నాయని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే మండల వ్యవసాయాధికారులను సంప్రతించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో శ్యామ్, మధులిక రైతులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై అధికారులకు శిక్షణ



ఎన్నికల అధికారులకు శిక్షణ ఇస్తున్న ఎంపిడిఓ శంకర్

**చౌటకూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన చౌటకూరులోని రైతువేదికలో సోమవారం 72మంది ఎన్నికల అధికారులకు (ప్రొసీడింగ్ అధికారులు) రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శంకర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్, ఎంఈఓ అనురాధ, టిఓటి భూమయ్య, ఉపాధ్యాయులు, మండలపరిషత్ సిబ్బంది మహేశ్వర్‌రెడ్డి, శైలజ పాల్గొన్నారు.

## గొప్ప మనసును చాటుకున్న ఆటో డ్రైవర్

**-ప్రత్యేకంగా అభినందించి సన్మానించిన ఎస్ఐ**



ఆటో డ్రైవర్‌ను అభినందిస్తున్న ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్

**ఝరాసంగం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
ఆటోలో డబ్బులను మరిచిపోయి ఇంటికి చేరుకున్న ప్రయాణికుడికి ఆటో డ్రైవర్ ఇంటికెళ్లి డబ్బులు అందించి తన మంచి మనసును చాటుకున్నాడు. ఇందుకు సంబంధించి ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ కథనం ప్రకారం పూర్తి వివరాలు... మండల కేంద్రమైన ఝరాసంగం గ్రామానికి చెందిన సగమేష్ దసరా పండగను పురస్కరించుకుని జహీరాబాద్‌లో సరుకులు కొనుగోలు చేసుకుని మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికిచెందిన ఆటోడ్రైవర్ రాజ్‌కుమార్ ఆటోలో స్వగ్రామానికి చేరుకుని సరుకులు తీసుకుని ఇంటికి వెళ్లిపోయాడు. ఇంట్లోకి వెళ్లాక సరుకులు, డబ్బులు సరిచూసుకోగా జేబులోని 8వేల రూపాయల కానరాలేదు. ఆటోతో ఇంటికి వెళ్లిన రాజ్‌కుమార్‌కు ఆటోలో 8వేల రూపాయలు కానరావడంతో డబ్బుతో ఝరాసంగంలోని పోలీసుఠాణాకు చేరుకుని ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్‌కు డబ్బులను అందచేసి వివరాలు వెల్లడించాడు. ఆటోలో పోగొట్టుకున్న డబ్బులు ఝరాసంగం గ్రామానికి చెందిన సంగమేశ్‌విగా గుర్తించి బాధితుడికి అప్పగించిన ఆటో డ్రైవర్ రాజ్‌కుమార్‌ను ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాతో సత్కరించారు.

# మండలంలో ఖరారైన ఎన్నికల రిజర్వేషన్లు

**-జడ్పీటీసి బిసి జనరల్-ఎంపిపి జనరల్**

**పుల్‌కల్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
మండలంలో త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని అధికారులు రిజర్వేషన్లను ఖరారుచేశారు. జడ్పీటిసి స్థానం (బిసి జనరల్‌కు), ఎంపిపి (జనరల్)కు రిజర్వు అయ్యాయి. 9ఎంపిటిసి స్థానాలతోపాటు 19గ్రామ పంచాయతీల రిజర్వేషన్‌లు ఇలా ఉన్నాయి. సింగూరు ఎంపిటిసి (ఎస్సీ మహిళ), ముదిమాణిక్యం (ఎస్సీ జనరల్), పోచారం, మిన్పూర్ (బిసి మహిళ), లక్ష్మీసాగర్, కోడూర్ (బిసి జనరల్), గొంగ్లూరు (ఎస్టీ జనరల్), పులకల్ (జనరల్ మహిళ), పెద్దారెడ్డిపేట(జనరల్)కు రిజర్వు అయ్యాయి. మండలంలోని 19గ్రామాల పంచాయతీలను పరిశీలిస్తే... ఎస్సీ మహిళలకు 2, జనరల్ మహిళలకు 2, బిసి మహిళలకు 3, బిసి జనరల్‌కు 3, ఎస్టీ మహిళలకు 2, ఎస్టీ జనరల్‌కు 2, జనరల్ మహిళలకు 2, జనరల్‌కు 3 పంచాయతీలను రిజర్వు చేశారు. గొంగ్లూర్, రాయపహాడ్ పంచాయతీలు ఎస్సీ మహిళలకు, పోచారం ముద్దాయిపేట ఎస్సీ జనరల్‌కు, ఎస్ ఇటిక్యాల, సింగరు, కోడూర్ బిసి మహిళలకు, ముదిమాణిక్యం, మంతూరు, బస్వాపూర్ బిసి జనరల్‌కు, లాల్సింగ్ తండా, మిన్పూర్ తండా ఎస్టీ మహిళలకు, గొంగ్లూర్‌తండా, హన్యనాయక్‌తండా ఎస్టీ జనరల్‌కు ఇసోజిపేట, లక్ష్మీసాగర్, మిన్పూర్ జనరల్‌కు, పెద్దారెడ్డిపేట, పుల్‌కల్ జనరల్ మహిళలకు రిజర్వు అయ్యాయి.

**చౌటకూరు మండలంలో...**
చౌటకూరు మండల జడ్పీటిసి, ఎంపిపి స్థానాలు ఎస్సీ మహిళలకు రిజర్వు అయ్యాయి. మండలంలోని 6ఎంపిటిసి స్థానాల్లో ఎస్సీ మహిళకు 1, బిసి మహిళలకు 2, బిసి జనరల్‌కు 1, జనరల్‌కు 1, జనరల్ మహిళకు 1 స్థానాలు రిజర్వు అయ్యాయి. చౌటకూరు(జనరల్ మహిళకు), సుల్తాన్‌పూర్, శివంపేట బిసి మహిళలకు, కోర్పోలు జనరల్ మహిళకు, చక్రియాల బిసి జనరల్‌కు, వెంకట కిష్టాపూర్ ఎస్సీ జనరల్‌కు కేటాయించారు. మండలంలోని 15గ్రామ పంచాయతీలను ఎస్సీ మహిళలకు 2, ఎస్సీ జనరల్‌కు 2, బిసి మహిళలకు 3, బిసి జనరల్‌కు 3, ఎస్సీ జనరల్‌కు 1, జనరల్‌కు 2, జనరల్ మహిళలకు 2 చొప్పున అధికారులు రిజర్వే చేశారు. లింగంపల్లి, పోసానిపల్లి ఎస్సీ మహిళలకు, బద్రిగూడెం, సుల్తాన్‌పూర్ ఎస్సీ జనరల్‌కు, బొమ్మారెడ్డిగూడెం ఎస్టీ జనరల్‌కు, చౌటకూరు, తాడ్దాన్‌పల్లి, ఉప్పరిగూడెం బిసి మహిళలకు, కోర్పోలు, శివంపేట, వెంకట కిష్టాపూర్ బిసి జనరల్‌కు, చక్రియాల, వెండకోలు జనరల్‌కు, గంగోజిపేట, సరాఫ్‌పల్లి పంచాయతీలు జనరల్ మహిళలకు ఖారారు చేశారు.




గ్రామ పంచాయతీ కార్యాలయం దృశ్యం

## ఒడ్డే ఓబన్న జీవితం అందరికి స్ఫూర్తిదాయకం

**-విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి**



ఒడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
భావితరాలకు ఒడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఒడ్డే ఓబన్న విగ్రహాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ జైపాల్, వడ్రసంఘం అధ్యక్షులు లింగయ్య, రామచంద్రాపురం, భారతీనగర్ కార్పొరేటర్లు బూరుగడ్డ పుష్పనగేష్, వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, నాయకులు పరమేష్‌యాదవ్, ఐలేష్‌యాదవ్, పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో అంజిరెడ్డి పాల్గొని ఓబన్నవిగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు లింగయ్య, సైదులు, సత్తయ్య పాల్గొన్నారు.

## దసరాపండుగకైనా బోనస్ ఇప్పించండి సారూ..

**-మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి**



ఫోటో 4 ః మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

**పాపన్నపేట, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
దసరాపండుగకైనా సన్నవడ్ల బోనస్ డబ్బులు ఇప్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మెదక్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు శశిధర్‌రెడ్డి డిమాండ్‌చేశారు. సోమవారం పాపన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రకృతివైపరీత్యాలు, ఎడతెగనివానలతో జిల్లాలో చేతికొచ్చిన వేలాది ఎకరాల వరివంట మునిగిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. బతుకమ్మ, దసరాపండుగలకు డబ్బులులేక, ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. యాసంగిలో సన్నవడ్లకు ఇస్తానన్న బోనస్ డబ్బులు ఇంతవరకు ఇవ్వలేదని వాపోయారు. కనీసం ఈ రెండురోజుల్లో ఇస్తే, పండుగలు సంతోషంగా జరుపుకుంటారని అన్నారు. మెదక్ నియోజకవర్గంలో మంజీరానది ప్రవహిస్తుండటంతో ప్రభుత్వం మాటలునమ్మి, వేలాదిమంది రైతులు సన్నధాన్యం సాగుచేశారని చెప్పారు. డబ్బులు వెంటనే చెల్లిస్తారన్న నమ్మకంతో, ప్రైవేట్ వ్యాపారులకు అమ్మకుండా, ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో అమ్మి, ఇవుడు బోనస్ కోసం ఎదురుచూపులు చూస్తున్నారనీ ఆవేదన వ్యక్తంచేశారు. సమావేశంలో ఆయన వెంట మాజీ ఉపసర్పంచ్ అనిల్‌రెడ్డి, చిట్యాల రవీందర్, సంజీవరెడ్డి, బిఆర్ఎస్ యువనాయకులు ప్రేంకుమార్ ఉన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి మోటారు బిగింపు



కడపల్‌లో నీటి సమస్య పరిష్కారానికి మోటారును బిగిస్తున్న దృశ్యం

**సిర్గాపూర్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కడపల్ గ్రామంలోని 8,9వ వార్డులలో తాగునీటి సమస్య తాండవిస్తోందని కాలనీలవాసులు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్‌ల దృష్టికి తీసుకుపోగా స్పందించిన ప్రజాప్రతినిధులు కాలనీల్లో బోరుమోటారును మంజూరుచేయగా ఆదివారం కాలనీల్లో ఏర్పాటుచేశారు. తాగునీటి సమస్య పరిష్కారానికి బోరుమోటారు మంజూరు పట్ల గ్రామప్రజలు ఎంపి, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గుమ్మడిదల మండలంలో ప్రారంభమైన ఎన్నికల కోలాహలం

**-గుమ్మడిదల నూతన మున్సిపాలిటీ చైర్మన్ బిసికే కేటాయించే అవకాశాలు?**




మున్సిపాలిటీలోని వార్డు కార్యాలయం

**గుమ్మడిదల, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండల వ్యాప్తంగా ఎన్నికల రిజర్వేషన్ పై ఎన్నికల సన్నాహాల కోసం ఆశావాహులు బడా నాయకులను కలుస్తూ మచ్చిక చేసుకుంటున్నారు. గ్రామంలో ఏ ఒక్కరిని పలకరించినా ఎన్నికల వేడి అలుముకుంది. రిజర్వేషన్ ప్రక్రియ ప్రకారం నువ్వా నేనా అన్నట్టుగా నాయకులను కలుస్తూ ఎక్కడ ఇద్దరుకలిసినా అదేముచ్చటగా కొనసాగుతూ ఉంది. అధికార కాంగ్రెస్, అలాగే బిఆర్ఎస్, బిజెపి, నాయకులు గ్రామాలవారీగా ఏ అభ్యర్థిని ప్రకటిస్తే గెలుపు పొందుతాడు అనే వ్యక్తిత్వం, ప్రజాదరణ పొందిన వ్యక్తి, ఎవరా అని ఆరా తీస్తున్నారు. ఆశావాహులు మాత్రం నాయకుల ఇంటి చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరుగుతూ మచ్చిక చేసుకుంటున్నారు. హైదరాబాద్ తదితర ప్రాంతాలలో నివాసం ఉండే స్థానికనాయకులు గ్రామాలలో ఉదయంనుంచి సాయంత్రం వరకు ఉంటూ కార్యకర్తలు, నాయకులతో కార్యాచరణ కార్యక్రమాలు చేపడుతున్నారు. అభ్యర్థి ఎవరైనా సరే కానీ ఓటర్ల నాడిపట్టిన వారికే ఈ అవకాశం అంటున్నారు పలువురు నాయకులు. నువ్వా నేనా అనే జరిగే ఈ స్థానిక ఎన్నికలసమరంలో గెలుపు, అదృష్టం ఎవరిని వరించుతాయో మరికొద్ది రోజుల్లో తేలనుంది. రిజర్వేషన్ల తీరును చూస్తే నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపాలిటీ చైర్మన్ బిసికే కేటాయించే అవకాశాలు మెండుగా ఉన్నాయని మండలంలోని నాయకులు గుసగుసలు. ఏది ఏమైనా, రాబోయే ఎన్నికలు గుమ్మడిదల మున్సిపాలిటీతోపాటు మండలంలో మాత్రం మునుపటి కంటే కొంచెం భిన్నంగా ఉండే అవకాశం ఎక్కువ ఉంది అని పలువురి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధ్యాయుడి నుంచి ఎక్సైజ్ ఎస్ఐగా..

**సిర్గాపూర్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
మండల పరధిలోని పోచాపూర్ గ్రామానికి చెందిన మెరిగే వెంకటరమణ గ్రూపు-2 ఫలితాల్లో విజయం అందుకున్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో సబ్ ఇన్స్‌పెక్టర్‌గా ఉద్యోగాన్ని అందుకోనున్నారు. వెంకటరమణ ఇంతవరకు మండలంలోని అతిమ్యాల గ్రామంలోని ఎంపియుపిఎస్ పాఠశాలలో ఎస్జీటి ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు.

## ఉజలంపాడ్ వాసికి గ్రూప్-2లో జాబ్

**సిర్గాపూర్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని ఉజలంపాడ్‌గ్రామానికి చెందిన బిరాదర్ మనోహర్‌రావు గ్రూపు-2లో పరీక్షల్లో ప్రతిభచాటి జాబ్ అందుకున్నాడు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసర్‌గా (ఎస్సార్వో) ఉద్యోగం పొందారు. మనోహర్‌రావు 440 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంక్, చార్మినార్ జోన్‌లో మొదటిర్యాంక్ సాధించాడు. గ్రూప్-2లో ప్రతిభచాటి ఉద్యోగం పొందిన మనోహర్‌రావుకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై శిక్షణ తరగతులు



ఎన్నికలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

**మనూర్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
రానున్న స్థానికసంస్థల ఎన్నికలను (ఎంపిటిసి,జడ్పిటిసి) పురస్కరించుకుని సోమవారం మండలకేంద్రమైన మనూర్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారులు (పిఓ,ఏపిఓ)లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పిఓ, ఏపిలోకు అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ హైమద్ హుస్సేన్, మండల విద్యాధికారి రాజశేఖర్ శెట్కార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున్‌నగర్‌లో మహిళల సామూహిక పూజలు



అమ్మవారికి సామూహికంగా పూజలు చేస్తున్న మహిళలు

**రామచంద్రాపురం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున్‌నగర్ కాలనీలో దుర్గాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారిని అక్షర స్వరూపిణి శ్రీసరస్వతీమాతగా అలంకరించి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాలనీకిచెందిన మహిళలు అమ్మవారిసన్నిధిలో సామూహికంగా పూజాకార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈశ్వర్, దేవేందర్, సతీష్, వంశీ, భరత్‌గౌడ్, దత్తసాయి తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**-సరస్వతీమాత రూపంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ**



చిత్తారమ్మ దేవాలయంలో నిత్య చండీహోమం నిర్వహిస్తున్న భక్తులు

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
దుర్గామాత సోమవారం శ్రీసరస్వతీమాత రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. నిత్య చండీహోమాలు, సామూహిక కుంకుమార్చనలు, మండపాలవద్ద దుర్గమ్మ నామస్మరణతో భజనలతో రామాయంపేట మున్సిపాలిటీ ఆధ్యాత్మిక చింతనతో, మహిళల భక్తిశ్రద్ధలతో మారుమ్రోగుతుంది. మున్సిపాలిటీపరిధిలో శ్రీచిత్తారమ్మదేవాలయం, మహంకాళీదేవాలయం, ఏడీదుల ఎల్లమ్మదేవాలయం, కోటమ్మదేవాలయం, దుర్గమ్మదేవాలయంతోపాటు వివిధవార్డులలో 18మండపాలు ఏర్పాటు చేసి దుర్గామాతను ప్రతిష్ఠించారు. ఆలయాలలో నిత్యపూజలు జరుపుతూ అమ్మవారిని కొలుస్తున్నారు. శ్రీచిత్తారమ్మదేవాలయంలో నిత్య చండీహోమం, సామూహిక కుంకుమార్చలు నిర్వహిస్తుండగా, ఆయా యువజనసంఘాలు నెలకొల్పిన మండపాలవద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలుచేస్తున్నారు. చదువులతల్లిని పుస్తకాలు, నోట్‌బుక్‌లు, పెన్నులతో అలంకరించి పూజచేసిన అనంతరం వాటిని చదువుకునే పిల్లలకు పంచిపెట్టారు. విజయదశమి తెల్లవారు అక్టోబర్ 3న అమ్మవార్ల నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



బతుకమ్మను పేరుస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి



బతుకమ్మ వేడుకలు జరుపుకుంటున్న మహిళలు



బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఏడుపాయల్లో బోనాలు తీస్తున్న మైనంపల్లి శివాని

**బతుకమ్మను అలంకరించిన ఎమ్మెల్యే సునీతరెడ్డి...**

**శివ్వంపేట, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
తెలంగాణ సాంస్కృతిక పండగ బతుకమ్మ పండగను పురస్కరించుకొని మండలకేంద్రమైన శివ్వంపేటతో పాటు ఆయా గ్రామాలలో తీరొక్క పూలు తెచ్చి మహిళలు బతుకమ్మనుపేర్చారు. మండలంలోని ఎమ్మెల్యే స్వగ్రామమైన గోమారం గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి బతుకమ్మను అలంకరించారు.

**మనూర్‌లో...**

**మనూర్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మనూర్‌లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. సాయంత్రం బతుకమ్మలను గ్రామశివారులోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసుకున్నారు.

**పుల్‌కల్‌లో...**

**పుల్‌కల్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ పండగను వైభవంగా ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు.

**చౌటకూరు మండలంలో...**
మండలపరిధిలోని శివంపేట్, సుల్తాన్‌పూర్, చెక్రియాల్, వెండికోల్, లింగంపల్లి, చౌటకూరు, పోచంపల్లి, ఉప్పరగూడెం, బద్రిగూడెం తదితర గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు సామూహికంగా జరుపుకున్నారు.

**చిన్నశంకరంపేటలో...**

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
చిన్నశంకరంపేట పట్టణంలో సోమవారం తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా బతుకమ్మను కొన్నిగ్రామాల్లో సోమవారం నిర్వహించగా, మరికొన్ని గ్రామాల్లో మంగళ, బుధవారాల్లో జరుపుకోనున్నారు.

**బోనమెత్తిన మైనంపల్లి శివాని.. రాధిక..**

**పాపన్నపేట, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**
శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఏడుపాయల్లో సోమవారం అమ్మవారు శ్రీసరస్వతీదేవి అలంకారంతో, చేతిలో వీణాధారిణియై తెలుపురంగు వస్త్రాలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సతీమణి శివాని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బోనం తీశారు. ఇఓ చంద్రశేఖర్ ఆమెకు ఆలయమర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సాయిరెడ్డి, మహిళలు పెద్దయెత్తున పాల్గొన్నారు.